**SET – 4**

**Series : TYM**

**Code No. 11**

**Roll No.** | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నపత్రంలో **8** అచ్చయిన పుటలు ఉన్నాయా తనిఖీ చేసుకోండి.
- ప్రశ్నపత్రం కుడివైపున ఇచ్చిన కోడ్ నంబరును సమాధాన పత్రంలోని ముఖపత్రంలో రాయాలి.
- ఈ ప్రశ్నా పత్రంలో **17** ప్రశ్నలు ఉన్నాయా తనిఖీ చేసుకోండి.
- జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను తప్పకుండా రాయాలి.
- ప్రశ్నపత్రం చదవడానికి **15** నిమిషాలను కేటాయించారు. ప్రశ్నపత్రం 10.15 గంటలకు ఇస్తారు. విద్యార్థులు 10.15 నుంచి 10.30 వరకు ప్రశ్నాపత్రాన్ని చదువుకోవాలి. ఈ సమయంలో జవాబులు రాయకూడదు.
- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **17** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

సమయం : **3** గంటలు　　　　　　మొత్తం మార్కులు : **80**

*Time allowed : **3** hours*　　　　　　*Maximum Marks : **80***

## భాగం – ఎ (SECTION – A)

1. కింది గద్యాన్ని చదివి, దాని దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను ఎన్నుకొని రాయండి. **5 × 2 = 10**

తెలుగు సాహిత్యంలో 1400 నుండి 1500 వరకు శ్రీనాథ యుగము అంటారు. ఈ యుగాన్ని తెలుగు సాహిత్యంలో ఒక సంధి యుగంగా భావింపవచ్చును. ఈ కాలంలో పురాణ కవుల కావ్యానువాద విధానం కొనసాగింది, తరువాత వచ్చిన ప్రబంధ యుగానికి నేపధ్యంగా నిలిచింది. కొంత వాఙ్మయం అనువాదాలుగానూ, కొంత స్వతంత్ర కావ్యాలుగాను,కొంత నానావిధ వైచిత్ర్యంతోను ఆవిర్భవించింది. పురాణ కావ్యాలలో ప్రబంధ రీతులు గోచరమయ్యాయి. రచనలలో అక్షరరమ్యత, అర్ధగౌరవమూ కూడా భాసించాయి. లోకంలో ఉబుసుపోకకు చెప్పుకొనే కథల వంటివి కావ్యరూపం దాల్చాయి. శ్రీనాథుడు 1385-1470 మధ్యకాలంలో జీవించి ఉండవచ్చును. ఈ సమయానికి రెడ్డి రాజ్యాలు స్థిరపడ్డాయి. ప్రోలయ వేమారెడ్డి (1323-1350) రెడ్డి రాజ్యాన్ని స్థాపించాడు. వీరి రాజధాని మొదట అద్దంకి తరువాత కొండవీడు. ప్రోలయ వేమారెడ్డి తరువాత అతని తమ్ముడు అనవేమారెడ్డి, అనంతరం కుమారగిరి రాజ్యాన్ని పాలించారు. కుమారగిరి బావమరది కాటమవేముడు రాజమండ్రిలో రెడ్డి రాజ్యాన్ని దాదపు స్వతంత్రంగా పాలించసాగాడు. కుమారగిరికి సంతానం లేనందున అతని తరువాత అతని పినతాత కొడుకు పెదకోమటి వేముడు 400-1420 మధ్యకాలంలో రాజ్యం చేశాడు. ఈ పెదకోమటి వేముని ఆస్థాన కవి శ్రీనాథుడు. మంత్రి సింగనామాత్యుడు. రాజమండ్రిలో కాటమవేముడు, అతని వారసులు కూడా సాహిత్యాభిమానులు. స్వయంగా కవులు, యుగకర్త అయిన శ్రీనాథుడు మహా పండితుడు, విద్యాధికారి, వ్యవహర్త, కార్య నిర్వాహక నిపుణుడు. మూడుసార్లు దేశాటనము చేసి శాస్త్ర జ్ఞానానికి లోకజ్ఞతను జోడించాడు. ఇతడు మరుత్తరాట్చరిత్ర, శృంగార నైషధము, భీమఖండము, కాశీఖండము, పల్నాటి వీరచరిత్ర, హరవిలాసము, క్రీడాభిరామము, శివరాత్రి మహాత్మ్యము వంటి గ్రంథాలను రచించాడు. వీరభద్రారెడ్డికి అంకితంగా కాశీఖండం రచించిన శ్రీనాథుడు పోతనకు సమకాలికుడు. శ్రీనాథుడు కాశీఖండం, భీమఖండం అనే పురాణాలను తెనిగించినా, వానిని స్వతంత్రించి ప్రబంధాలవలె తెనిగించాడు.

భీమఖండం గోదావరీ తీరదేశ దివ్యవైభవ వర్ణనా గ్రంథమని చెప్పవచ్చును. కాశీఖండం ప్రౌఢాంధ్ర కవితా పరిజ్ఞానానికి చదువదగిన ప్రబంధం. శివరాత్రి మహాత్మ్యం అనే గ్రంథాన్ని కూడా శ్రీనాథుడే రచించాడు. శ్రీనాథునకు ప్రౌఢ కవి. పాకంమీద ప్రీతి ఎక్కువ. ఆయన హరవిలాసం రచించి అనబ తిప్పయ్యశెట్టికి అంకితమిచ్చాడు. కవిసార్వభౌముడుగా ప్రసిద్ధి చెందిన శ్రీనాథుడు పదిహేనవ శతాబ్దానికి చెందినవాడు.

**ప్రశ్నలు :**

(i) శ్రీనాథుడు రచించిన గ్రంథాలేవి ?

(అ) కాశీఖండం, భీమఖండం, శివరాత్రి మహాత్మ్యం మరియు హరవిలాసం.

(ఆ) కాశీఖండం, కాశ్మీరఖండము, శివరాత్రి మహాత్మ్యం మరియు హరవిలాసం.

(ఇ) భీమఖండం, శివరాత్రి మహాత్మ్యం, హరవిలాసం మరియు కాశ్మీరఖండము.

(ఈ) భీమఖండం, కాశ్మీరఖండము, కాశీఖండం, హరవిలాసం.

(ii) శ్రీనాథుడు ఎవరి సమకాలికుడు ?

(అ) పోతనకు సమకాలికుడు (ఆ) తిక్కనకు సమకాలికుడు

(ఇ) నన్నయకు సమకాలికుడు (ఈ) ఎఱ్ఱనకు సమకాలికుడు

(iii) శ్రీనాథుడు తన హరవిలాస కావ్యాన్ని ఎవరికి అంకితమిచ్చాడు ?

(అ) అనబ తిక్కనకు (ఆ) అనబ తిప్పయశెట్టికి

(ఇ) అనబ కేతనకు (ఈ) అనబ తిక్కయశెట్టికి

(iv) శ్రీనాథుడుకి గల బిరుదు ఏది ?

(అ) ఆదికవి (ఆ) కవిచక్రవర్తి

(ఇ) కవిసార్వభౌముడు (ఈ) హరికథా పితామహుడు

(v) శ్రీనాథుడు ఏ కాలంలోని వాడు ?

(అ) 1385-1470 మధ్యకాలం (ఆ) 1323-1350 మధ్యకాలం

(ఇ) 1400-1420 మధ్యకాలం (ఈ) 1400-1500 మధ్యకాలం

## భాగం – బి (SECTION – B)

2. కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 5 = 5**

"కాకినాడలోని కేశవ మెమోరియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి రితిక తన పాఠశాలలో జరిగిన మాతృ భాషా దినోత్సవం గురించి వివరిస్తూ, నెల్లూరులోని సావిత్రిబాయి ఫూలే బాలికల పాఠశాలలో చదువుతున్న తన మిత్రురాలు దివ్యశ్రీకి రాసినట్లుగా లేఖ" రాయండి.

3. కింది వానిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి వివరిస్తూ **రెండు వందల (200)** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 × 8 = 8**

(i) వార్తా పత్రికలు (ii) విజ్ఞాన విహార యాత్రలు

(iii) విద్యార్థులు – సంఘసేవ (iv) వాతావరణ కాలుష్యం

## భాగం – సి (SECTION – C)

4. కింది పద్యపాదానికి గణ విభజన చేసి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు కింది జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

"సురుచిరతారకాకు సుమశోభి నభోంగణ భూమిగాలమ"

(i) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(అ) మత్తేభం (ఆ) శార్దూలం

(ఇ) ఉత్పలమాల (ఈ) చంపకమాల

(ii) పై పద్యపాదంలోని గణాలు ఏమిటి ?

(అ) భ, ర, న, భ, భ, ర వ (ఆ) న, జ, భ, జ, జ, జ, ర

(ఇ) మ, స, జ, స, త, త, గ (ఈ) స, భ, ర, న, మ, య, వ

(iii) పై పద్యపాదంలో యతిమైత్రి స్థానం ఎన్నవ అక్షరం ?

(అ) 10 (ఆ) 11

(ఇ) 13 (ఈ) 14

(iv) పై పద్యపాదంలో మొత్తం ఎన్ని అక్షరాలుంటాయి ?

(అ) 20 (ఆ) 19

(ఇ) 21 (ఈ) 22

5. కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) "ఓ కృష్ణా ! నీ కీర్తి హంసవలె ఆకాశ గంగయందు మునుగుచున్నది" ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(అ) ఉపమాలంకారం (ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) అర్థాంతరన్యాసాలంకారం (ఈ) యధా సంఖ్యాలంకారం

(ii) "ఒక వస్తువు యాదర్ధ స్థితిని మించి వర్ణించుటను" ఏ అలంకారం అంటారు ?

(అ) యధా సంఖ్యాలంకారం (ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) ఉపమాలంకారం (ఈ) అర్థాంతరన్యాసాలంకారం

6. కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన జవాబుల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

(i) "పడ్వాదులు పరమగునపుడు ముువర్ణమునకు లోప పూర్ణ బిందువులు విభాషగనగు" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(అ) పుంప్వాదేశ సంధి (ఆ) త్రిక సంధి

(ఇ) పడ్వాది సంధి (ఈ) రుగాగమ సంధి

(ii) త్రికములనగా నేమి ?

(అ) ఏ, ఓ, ఆర్ (ఆ) ఆ, ఈ, ఏ

(ఇ) అ, ఇ, ఎ (ఈ) మ, వ, ర

(iii) కింది వానిలో రుగాగమ సంధికి చెందిన ఉదాహరణ.

(అ) చిట్ట చివర (ఆ) సరసపు మాట

(ఇ) పేదరాలు (ఈ) అక్కన్య

(iv) కింది వానిలో గసడదవాదేశ సంధికి చెందిన సూత్రం ఏది ?

(అ) "కర్మధారయములందు 'ము' వర్ణకమునకు పంపులగు".

(ఆ) "త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు".

(ఇ) "ప్రథమ మీది పురుషములకు గసడదవలు బహుళముగానగు".

(ఈ) "ఆమ్రేడితము పరంబగునపుడు కడాదుల తొలి యచ్చు మీది వర్ణములకెల్ల అదంతంబగు ద్విరుక్తటకారంబగు" .

7. కింది ప్రశ్నలకు, దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) సమాసంలోని మొదటి పదం సంఖ్యావాచకమైతే అది ఏ సమాసం ?

(అ) ద్వంద్వ సమాసం (ఆ) ద్విగు సమాసం

(ఇ) బహువ్రీహి సమాసం (ఈ) రూపక సమాసం

(ii) 'అన్నదమ్ములు' అనే పదం ఏ సమాసానికి చెందిన ఉదాహరణ ?

(అ) ద్వంద్వ సమాసం (ఆ) ద్విగు సమాసం

(ఇ) రూపక సమాసం (ఈ) బహువ్రీహి సమాసం

8. కింది జాతీయాలలో **రెండింటికి** అర్థం రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి. **2 × 2 = 4**

(i) తామరతంపర

(ii) ఆణిముత్యం

(iii) అడుగున పడిపోవు

(iv) అందెవేసిన చేయి

9. కింది వాటిలో **రెండు** సామెతలకు అర్థాలు రాయండి. **2 × 1 = 2**

(i) గోటితో పోయేదానికి గొడ్డలెందుకు.

(ii) చల్లకు వచ్చి ముంత దాచినట్లు.

(iii) చూసి రమ్మంటే కాల్చి వచ్చినట్లు.

(iv) తన్నితే బూరెల బుట్టలో పడ్డట్లు.

10. కింది పదాలకు, దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) పసిడి

(అ) ఇత్తడి, కంచు (ఆ) వెండి, రాగి

(ఇ) స్వర్ణము, పైడి (ఈ) పాత్ర, గిన్నె

(ii) ముఖం

(అ) తల, శిరస్సు (ఆ) నోరు,ఆస్యము

(ఇ) వదనము, ఆననము (ఈ) హస్తము, చేయి

## భాగం – డి (SECTION – D)

11\. కింది వానిలో ఏదైనా **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి.

(ii) చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

12\. కింది ప్రశ్నలలో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 × 2 = 2**

(i) జానపదుడు తన పట్టణం మిత్రుణ్ణి పల్లెటూరుకు ఎందుకు రమ్మని ఆహ్వానించారు ?

(ii) చిత్రగ్రీవం ఏ వయస్సులో ఏమేం చేయగల్గిందో రాయండి.

13\. కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) అమరావతి అద్భుతమైన శిల్ప కళలకు కాణాచి.

(ii) వరిచేలో నీరు పడ్డది నీవు రావాలి.

(iii) సత్సంగతి కంటె లోకమందు మేలేదియు లేదు.

(iv) సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు.

14\. కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 7 = 7**

(i) మాసర్దారుడు తొందరన్ బడియ సన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుజేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగా బనిచెదన్, నా తల్లిగా దోడుగా
దోసిళ్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

(ii) తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్స దాచారముల్
తనదేహాత్మల నెత్తెఱంగున నదాతానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయగా
ననువౌ బుద్ధి మొసంగుమీ ప్రజకు దేవా ! భక్తచింతామణీ !

15. కింది వానిలో **ఒక** ప్రశ్నకు – జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) 'మాతృ భావన' పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

(ii) "కోపం కారణంగా వ్యాసుడు కాశీ నగరాన్నే శపించాలనుకున్నాడు కదా ! కోపం మనిషి విచక్షణను నశింపజేస్తుంది" అనే అంశం గురించి రాయండి.

16. కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేకదనంబున బేర్చి దిక్కులున్.

(ii) వనితా రత్నంబులులీ భవ్య హైందవ భూజంగమ పుణ్య దేవతలు.

(iii) బలిచక్రవర్తి ఇంటి వాకిలా అన్నట్లున్నది.

(iv) మనిషి కనువిచ్చినప్పుడే వాని అందచందాలు చవిగొన్నాడు.

17. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(i) రామ-లక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెల్పండి.

(ii) రామ-లక్ష్మణులు సీతను అన్వేషిస్తూ పంపా సరస్సు తీరానికి చేరిన వృత్తాంతాన్ని రాయండి.

(iii) రావణుని చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెలపండి.

(iv) సీతారామలక్ష్మణులు అయోధ్యను వీడి, చిత్రకూటం చేరిన వృత్తాంతాన్ని తెలపండి.